సాయి అక్షితను అభినందిస్తున్న కలెక్టర్ ప్రావీణ్య

బాక్సింగ్ విజేతకు కలెక్టర్ అభినందన

హనుమకొండ/హనుమకొండ చౌరస్తా, సెప్టెంబర్ 11: నేషనల్ బాక్సింగ్ చాంపియన్ విజేత కందుకూరి సాయి అక్షితను బుధవారం కలెక్టర్ పీ ప్రావీణ్య అభినందించారు. హనుమకొండ ఖేలో ఇండియా బాక్సింగ్ సెంటర్‌కు చెందిన సాయి అక్షిత గ్రేటర్ నోయిడాలో జరిగిన ఆర్ఈసీ టాలెంట్ హంట్ ఫేజ్-1లో (66-70 కిలోల విభాగం) కాంస్య పతకం సాధించింది. ఈ మేరకు బుధవారం తల్లిదండ్రులు, కోచ్‌తో కలిసి కలెక్టర్‌ను కలిసింది. రాబోయే నేషనల్ లెవల్‌లో గోల్డ్ మెడల్ సాధించాలని సాయి అక్షిత, కోచ్ దేవరకొండ ప్రభుదాస్‌కు కలెక్టర్ ప్రావీణ్య సూచించారు. అలాగే, క్రీడాకారులను గుర్తించి ఉన్నత శిఖరాలకు చేరుకోవడానికి కృషి చేస్తున్న డీవైఎస్‌వో అశోక్ కుమార్‌ను కూడా కలెక్టర్ అభినందించారు. కాగా, ఉమ్మడి వరంగల్ జిల్లా బాక్సింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అక్షితతోపాటు ఆమె తల్లిదండ్రులు కందుకూరి చరణ్-సుహాసిని, కోచ్ దేవరకొండ ప్రభుదాస్‌ను సన్మానించారు. కార్యక్రమంలో 5వ డివిజన్ కార్పొరేటర్ పోతుల శ్రీమన్నారాయణ, మాజీ కార్పొరేటర్ పుప్పాల ప్రభాకర్, బాక్సింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు రవీందర్, ఉపాధ్యక్షుడు గడ్డం చంద్రమౌళి, క్రీడాకారులు పాల్గొన్నారు.

రైతు వేదికలో నాగపాము

ఐనవోలు, సెప్టెంబర్ 11 : మండలంలోని కొండపర్తి రైతు వేదికలోకి నాగుపాము చొరబడింది. దీంతో అక్కడ విధులు నిర్వర్తిస్తున్న ఏఈవో ఆఫ్రిన్ భయాందోళనలకు గురై, బయటకు వచ్చి చుట్టు పక్కల రైతులకు తెలియజేసింది. అక్కడికి చేరుకున్న రైతులు ఆ నాగుపామును చంపారు. ఎవరికీ ఎలాంటి ప్రమాదం జరుగక పోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.

బయటికి వస్తున్న నాగుపాము

'డీఏ ఇవ్వకుంటే పోరాటమే'

ఐనవోలు, సెప్టెంబర్ 11 : పెండింగ్‌లో ఉన్న డీఏలను వెంటనే విడుదల చేయకపోతే పోరాటం తప్పదని టీఎస్ యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పెండెం రాజు హెచ్చరించారు. బుధవారం మండలంలో సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ మేరకు గర్మిళ్లపల్లి, సింగారం, కొండపర్తి, ఐనవోలు ఉన్నత పాఠశాలల్లో జరిగిన సమావేశాల్లో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో పెట్టిన విధంగా వెంటనే డీఏలు ప్రకటించాలని డిమాండ్ చేశారు. కేజీబీవీ సిబ్బందికి మినిమం టైం స్కేలు వర్తింపజేయాలన్నారు. జిల్లా కార్యదర్శులు సీహెచ్ లింగారావు, తిరునహరి శ్రీనివాస్, మండల బాధ్యులు బ్రహ్మచారి, విజయభాస్కర్, రాము పాల్గొన్నారు.

వరద నష్టం అంచనాలను తక్షణమే సమర్పించాలి

మేయర్ గుండు సుధారాణి

ఇంజినీర్లతో సమీక్షిస్తున్న మేయర్ గుండు సుధారాణి

వరంగల్, సెప్టెంబర్ 11 : ఇటీవల నగరంలో కురిసిన భారీ వర్షాలతో జరిగిన నష్టం అంచనాలను రూపొందించి తక్షణమే అందజేయాలని మేయర్ గుండు సుధారాణి ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. బుధవారం కార్పొరేషన్ కార్యాలయంలో అధికారులతో వరద నష్టం, తాగునీటి సరఫరాపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇటీవల వర్షంతో గ్రేటర్‌లో దెబ్బతిన్న ఇళ్లు, రహదారులు, పైపులైన్ల నష్టం అంచనాలను డివిజన్ వారీగా రూపొందించాలని సూచించారు. గ్రేటర్ పరిధిలో అన్ని డివిజన్లలో సమాంతరంగా తాగునీటి సరఫరా జరుగాలన్నారు. ముఖ్యంగా అండర్ రైల్వేగేట్ ప్రాంతాల్లో తాగునీటి సరఫరాలోని ఇబ్బందులను అధిగమించాలన్నారు. రాంపూర్, ఎనుమాముల ప్రాంతాల్లో సంపుల నిర్మాణాలకు ప్రతిపాదనలు చేయాలని సూచించారు. తాగునీటి సరఫరా సమయంలో విద్యుత్ అంతరాయం కలుగకుండా ధర్మసాగర్ ఫిల్టర్‌బెడ్‌లో ప్రత్యేకంగా జనరేటర్‌ను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. సమావేశంలో ఎస్ఈలు ప్రవీణ్ చంద్ర, రాజయ్య, ఈఈలు శ్రీనివాస్, మహేందర్, డీఈలు సంతోష్‌బాబు, సారంగం, కృష్ణమూర్తి, రవికిరణ్, రంగారావు, శివానంద్, శ్యామ్‌మోహన్, రాజ్‌కుమార్, ఏఈలు పాల్గొన్నారు.

పేకాటరాయుళ్ల అరెస్టు

ఆత్మకూరు/పరకాల (నడికూడ) : ఆత్మకూరు మండలం చౌళపల్లి గ్రామానికి చెందిన ఏడుగురు పేకాడుతుండగా బుధవారం రాత్రి అరెస్టు చేసినట్లు సీఐ సంతోశ్‌కుమార్ తెలిపారు. చౌళపల్లి శివారులో దాడులు నిర్వహించి ఏడుగురిని అరెస్టు చేసి, వారి వద్ద నుంచి ఏడు సెల్ ఫోన్లు, రూ.10,860 నగదు స్వాధీనం చేసుకున్నట్లు వివరించారు. అలాగే, నడికూడ మండలంలోని రామకృష్ణపురంలో కూడా పేకాడుతున్న ఏడుగురిని పట్టుకుని వారి నుంచి రూ.14,050, ఆరు సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు దామెర ఎస్సై కొంక అశోక్ తెలిపారు. అరెస్టయిన వారిలో ఎరుకల మహేందర్, ఎరుకల రాజు, పెండ్లి మహేందర్, పెండ్లి దేవేందర్, నల్ల దేవేందర్, గాజ కిరణ్, పెండ్లి తిరుపతి ఉన్నారు.

దౌర్జన్యం చేసిన వ్యక్తులపై కేసు నమోదు

హసన్‌పర్తి, సెప్టెంబర్ 11 : అక్రమంగా భూమిలోకి ప్రవేశించి దౌర్జన్యం చేసిన వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు సీఐ చేరాలు తెలిపారు. ముచ్చర్లకు చెందిన ఆకుల వినయ్‌కుమార్ హసన్‌పర్తి శివారులోని సర్వే నంబర్183లో 487.16 గజాల భూమిని ఆకుల శశి కుమార్ వద్ద 2022 లో కొనుగోలు చేశాడు. కాగా, ఇదే గ్రామానికి చెందిన గొర్రె రమేశ్, అతడి కుమారుడు ప్రసన్న, మరికొంత మంది అక్రమంగా వినయ్‌కుమార్ భూమిలోకి ప్రవేశించి, అక్కడ పనులు చేస్తున్న వ్యక్తులపై దౌర్జన్యం చేసి, బెదిరించారు. గతంలో కూడా ఈ విషయంలో గొర్రె రమేశ్‌పై కేసు నమోదైనట్లు బాధితుడు తెలిపారు. ఈ భూమిపై కోర్టులో ఇంజెక్షన్ ఆర్డర్ పొందానని పేర్కొన్నాడు. దీంతో వినయ్‌కుమార్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

నేటి నుంచి న్యూశాయంపేట రైల్వే గేట్ మూసివేత

న్యూశాయంపేట, సెప్టెంబర్ 11 : కాజీపేట-వరంగల్ రైల్వే స్టేషన్ల మధ్యలోని న్యూశాయంపేట రైల్వే గేటును గురువారం నుంచి ఐదు రోజులపాటు మూసివేస్తున్నట్లు రైల్వే అధికారులు తెలిపారు. రైల్వే గేట్ వద్ద మూడో లైన్ మరమ్మతు పనులు జరుగుతుండడంతో ఈ నెల 16 వరకు గేటును మూసి వేస్తున్నామని పేర్కొన్నారు. ప్రజలు ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా రాకపోకలు కొనసాగించాలని కార్పొరేటర్ మామిండ్ల రాజు కోరారు.

పులుకూర్తిలో పత్తిపంటను పరిశీలిస్తున్న అధికారులు

తెగుళ్లు సోకిన పంటల పరిశీలన

దామెర, సెప్టెంబర్ 11 : మండలంలో ఇటీవల కురిసిన వర్షాలకు తెగుళ్లు సోకిన పత్తిపంటలను మండల వ్యవసాయశాఖ అధికారులు బుధవారం పరిశీలించారు. పులుకూర్తి, దామెర, కోగిల్వాయి, పసరగొండ గ్రామాల్లో కురిసిన వర్షాలతో పత్తి పూత రాలడం, ఆకులు ఎర్రగా మారడాన్ని గుర్తించారు. అనంతరం రైతులకు పలు సూచనలు ఇచ్చారు. కార్యక్రమంలో ఏవో రాకేశ్, ఏఈవో రామకృష్ణ, రైతులు పాల్గొన్నారు.

బాలికల సంరక్షణ మన బాధ్యత

ఆత్మకూరు, సెప్టెంబర్ 11: బాలికల సంరక్షణ మన అందరి బాధ్యత అని పెద్దాపురం జిల్లా పరిషత్ పాఠశాల హెచ్ఎం శ్రీనివాస్ అన్నారు. బుధవారం పాఠశాలలో సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు లింగాధారిత హింస, లింగ సున్నితత్వంపై అవగాహన కల్పించారు. అనంతరం 12మంది విద్యార్థులతో బాలల పరిరక్షణ కమిటీ ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో సర్వోదయసంస్థ ట్రైనింగ్ కోఆర్డినైటర్ ఇందిర, ఉపాధ్యాయులు దేవేందర్, రాంచందర్‌రావు, బాలు నాయక్, సునీల్‌కుమార్, అశోక్ వర్ధన్‌రెడ్డి, పరిపూర్ణాచారి, భానుప్రసాద్, సర్వోదయ యూత్ జిల్లా ఫీల్డ్ కోఆర్డినేటర్ చాపర్తి రవీందర్ పాల్గొన్నారు.

'హిందూ ముస్లింల పేరుతో బీజేపీ రాద్ధాంతం'

ధర్మసాగర్, సెప్టెంబర్ 11 : కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రైతాంగ సాయుధ పోరాట యోధుల్ని మరిచి, హిందూ ముస్లింల పేరుతో రాద్ధాంతం చేస్తున్నదని సీపీఐ జిల్లా కార్యదర్శి కర్రె భిక్షపతి అన్నారు. మండల కేంద్రంలో బుధవారం తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట 76వ వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా బొడ్డు అబ్రహం, తోకల రాజిరెడ్డి, మంద నారాయణ చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. రైతాంగ సాయుధ పోరాట సమయంలో బీజేపీ ఆనవాళ్లు కూడా లేవన్నారు. కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి తోట భిక్షపతి, మద్దెల ఎల్లేశ్, మునిగాల భిక్షపతి, లక్ష్మి, పద్మ, మల్లయ్య, మండల కార్యదర్శి కొట్టె వెంకటేశ్, చిలుక బాబు, రత్తమ్మ పాల్గొన్నారు.

ఐకార్‌లో ఐనవోలు విద్యార్థినికి జాతీయ స్థాయి ర్యాంకు

సుష్మక్షిత

ఐనవోలు, సెప్టెంబర్ 11: ప్రతిష్ఠాత్మక ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ అగ్రికల్చరల్ రీసెర్చ్(ఐకార్)జాతీయస్థాయి ప్రవేశ పరీక్షలో ఐనవోలు విద్యార్థిని సత్తా చాటింది. ఏఐఈఈఏ అగ్రికల్చరల్ వర్సిటీ విడుదల చేసిన ఫలితాల్లో మండల కేంద్రానికి చెందిన మాజీ సర్పంచ్ పల్లకొండ సురేశ్, ఇంద్ర దంపతుల కూతురు పల్లకొండ సుష్మక్షిత జాతీయ స్థాయిలో 349 ర్యాంకు సాధించింది. దేశ వ్యాప్తంగా ఎస్టీ కేటగిరీలో 4వ ర్యాంక్ సాధించింది. ఏఐఈఈఏ(పీజీ)లో ఆమె సీటు సాధించి మండల వాసుల ప్రశంసలు అందుకుంది.

ప్రభుత్వ ప్లీడర్‌గా పోతరాజు రవి

వరంగల్ లీగల్, సెప్టెంబర్ 11: వరంగల్ జిల్లా ప్రభుత్వ ప్లీడర్‌గా న్యాయవాది పోతరాజు రవిని నియమిస్తూ కలెక్టర్ సత్య శారద బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఇప్పటి వరకూ ఈ బాధ్యతల్లో కొనసాగిన శ్యామ్ సుందర్ రావు గడువు ముగియడంతో ఆయన స్థానంలో తాత్కాలికంగా రవిని నియమించారు. గతంలో పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా కూడా సేవలందించిన రవి నియామకం పట్ల పలువురు న్యాయవాదులు హర్షం వ్యక్తం చేశారు.

భద్రకాళీ అమ్మవారి ఒడి బియ్యం వేలం

వరంగల్,సెప్టెంబర్ 11 : భద్రకాళీ అమ్మవారి ఒడి బియాన్ని బుధవారం బహిరంగ వేలం నిర్వహించారు. ఆలయ ఆవరణలో దేవాదాయ శాఖ పరిశీలకుడు సంజీవరెడ్డి పర్యవేక్షణలో ఈవో శేషు భారతి, ప్రధాన అర్చకుడు వేలం నిర్వహించారు. ఇందులో ముగ్గురు పాటదారులు పాల్గొన్నారు. 65 క్వింటాళ్ల ఒడి బియ్యాన్ని రూ.1,05,000కు పాటపాడి గుండా రమేశ్ దక్కించుకున్నారు.

'బీసీ కులగణన వెంటనే ప్రారంభించాలి'

సుబేదారి,సెప్టెంబర్11 : హైకోర్టు తీర్పును గౌరవించి, వెంటనే బీసీ కులగణన చేపట్టాలని బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు వడ్లకొండ వేణుగోపాల్‌గౌడ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బీసీలకు స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తామని ఎన్నికల ప్రచారంలో చెప్పిన రేవంత్‌రెడ్డి ఇచ్చిన హామీని నిలుపుకోవాలని పేర్కొన్నారు. లేనిపక్షంలో బీసీ ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని వేణుగోపాల్‌గౌడ్ ఒక ప్రకటనలో హెచ్చరించారు.

'అక్రమ నిర్మాణాలను కూల్చివేయాలి'

ఆత్మకూరు, సెప్టెంబర్ 11 : కటాక్షపురం పెద్ద చెరువు శిఖం భూములను కొందరు అక్రమిస్తున్నారని, చెరువులోనే అక్రమంగా నిర్మాణాలు చేపడుతున్నారని వెంటనే చర్యలు తీసుకొని, వాటిని కూల్చివేయాలని బీజేపీ నాయకులు బుధవారం తహసీల్దార్ జగన్ మోహన్‌రెడ్డికి వినతి పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో ముత్యాల శ్రీనివాస్, బలవంతుల రాజు, పైడి, ఎదులాపురం శ్రావణ్‌కుమార్, ఇర్సుడ్ల సదానందం, పీసాల సాంబయ్య పాల్గొన్నారు.

వాణిజ్య

మేకిన్ తెలంగాణే లక్ష్యం

ఏఐని అందరికీ అందుబాటులోకి తేవాలి • రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు

క్యూనీఎఫ్ఐ సదస్సును జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభిస్తున్న మంత్రి శ్రీధర్ బాబు

హైదరాబాద్, సెప్టెంబర్ 11 (నమస్తే తెలంగాణ): రాష్ట్రాన్ని ఉత్పాదక రంగంలో అగ్రగామిలా నిలిపేలా 'మేకిన్ తెలంగాణ' భావనను పెంపొందించాల్సిన అవసరం ఉందని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పారిశ్రామిక రంగానికి పిలుపునిచ్చారు. దేశీయ మార్కెట్‌లో తెలంగాణ ఉత్పత్తులకు ఆదరణ ఉండేలా నాణ్యతకు ప్రాధాన్యతనివ్వాలని సూచించారు. క్వాలిటీ సర్కిల్ ఫోరం ఆఫ్ ఇండియా (క్యూనీఎఫ్ఐ) హైదరాబాద్ చాప్టర్ 38వ వార్షిక సదస్సును బేగంపేటలోని ఓ హోటల్‌లో ప్రారంభించిన అనంతరం ఆయన ప్రసంగించారు. పరిమాణంపైనే కాకుండా నాణ్యతకు ప్రాధాన్యతనిస్తే దేశమంతా మనవైపు చూస్తుందన్నారు. ఇక ఉద్యోగుల సృజనాత్మకతను వెలికితీసి ఆయా రంగాల్లో ఉత్పాదకతను పెంచేందుకు క్వాలిటీ ఫోరం చేస్తున్న కృషిని మంత్రి శ్రీధర్ బాబు అభినందించారు. 'క్యాంపస్ టు కార్పొరేట్' అనే మూడు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని రూపొందించడం ప్రశంసనీయమని కొనియాడారు. క్వాలిటీ సర్కిల్ శిక్షణ కార్యక్రమాలకు సహకరించిన ఈసీఐఎల్, ఎన్ఎండీసీ, ఆర్టీసీ, థర్మోపాడ్స్, థర్మోకేబుల్స్, ఉషా ఇంటర్నేషనల్, టాటా గ్రూప్, రేణుకా ప్లాస్టిక్, తోషిబా, రామ్‌కో, కెసీపీ సిమెంట్స్, హెచ్ఎల్, మిధాని, బీఈఎల్ సంస్థలకు ఈ సందర్భంగా మంత్రి ప్రోత్సాహకాలు అందజేశారు.

కృత్రిమ మేధను ప్రోత్సహిస్తాం

కృత్రిమ మేధస్సు (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ లేదా ఏఐ)ను అందరికీ అందుబాటులోకి తెచ్చేందుకు సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలోని తెలంగాణ ప్రభుత్వం తన వంతు కృషి చేస్తోందని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. రోజువారీ కార్యక్రమాల్లోనూ ఏఐ భాగమైపోయిందని, దీనిని మరింతగా ప్రోత్సహించేందుకు ప్రభుత్వం తగిన విధానాలతో ముందుకుపోతోందని చెప్పారు. ఇందులో భాగంగానే విద్యార్థుల భవిష్యత్ అవసరాలు తీర్చేలా స్కిల్డ్ వర్శిటీల ఏర్పాటుకు ప్రభుత్వం పెద్దపీట వేస్తోందన్నారు. ఏఐ వినియోగంపై ఉద్యోగులు, కార్మికులు, పరిశ్రమ ప్రతినిధులకు అవగాహన కల్పిస్తామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో ఫోరం జాతీయ చైర్మన్ శ్యామ్ మోహన్, హైదరాబాద్ చాప్టర్ చైర్మన్ బాలకృష్ణారావులు కూడా మాట్లాడారు.

పడేసిన బ్లూచిప్

సెన్సెక్స్ 398, నిఫ్టీ 122 పాయింట్ల పతనం

ముంబై, సెప్టెంబర్ 11: దేశీయ స్టాక్ మార్కెట్లు వరుసగా మూడోరోజు నష్టాలోకి జారుకున్నాయి. బ్లూచిప్ సంస్థల షేర్లు కుప్పకూలడంతో ప్రారంభంలో లాభపడిన సెన్సెక్స్ చివర్లో భారీగా నష్టపోయింది. అటు నిఫ్టీ తన 25 వేల మార్క్ దిగువకు పడిపోయింది. టాటా మోటర్స్, రిలయన్స్, ఎల్ అండ్‌టీ షేర్లలో అమ్మకాలు పోటెత్తడంతో పాటు అంతర్జాతీయ మార్కెట్ల నుంచి వచ్చిన ప్రతికూల సంకేతాలు నష్టాలవైపు నడిపించాయి. ఇంట్రాడేలో 500 పాయింట్ల వరకు నష్టపోయిన 30 షేర్ల ఇండెక్స్ సూచీ సెన్సెక్స్ చివరకు 398.13 పాయింట్లు కోల్పోయి 81,523.16 వద్ద ముగిసింది. మరో సూచీ నిఫ్టీ 122.65 పాయింట్లు కోల్పోయి 24,918.45 వద్ద ముగిసింది. 30 షేర్ల ఇండెక్స్‌లో టాటా మోటర్స్ అత్యధికంగా 6 శాతం నష్టపోయి టాప్ లూజర్‌గా నిలిచింది. ఎన్‌టీపీసీ, అదానీ పోర్ట్స్, ఎల్‌అండ్‌టీ, ఎస్బీఐ, జేఎస్‌డబ్ల్యూ స్టీల్ కూడా నష్టపోయాయి. కానీ, ఏషియన్ పెయింట్స్, బజాజ్ ఫైనాన్స్, హెచ్‌యూఎల్, బజాజ్ ఫిన్‌సర్వ్‌లు మాత్రం లాభాల్లో ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్లో బ్యారెల్ క్రూడాయిల్ ధర 70 డాలర్ దిగువకు పడిపోయినప్పటికీ ఆసియా మార్కెట్లలో కరెక్షన్ జరిగిందని జియోజిట్ ఫైనాన్షియల్ సర్వీసెస్ హెడ్ వినోద్ నాయర్ తెలిపారు. రంగాలవారీగా ఆయిల్ అండ్ గ్యాస్ 2.25 శాతం, మెటల్ 1.35 శాతం, యుటిలిటీ 1.29 శాతం, ఆటో 1.17 శాతం, కమోడిటీస్ 1.14 శాతం, టెలికం రంగ షేర్లు కుదేలయ్యాయి.

2 రోజుల్లో 1,000 అప్

మళ్లీ పెరుగుతున్న బంగారం ధరలు

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 11: బంగారం మళ్లీ ప్రియమవుతున్నది. ప్రస్తుత పండుగ సీజన్‌కావడంతో కొనుగోళ్లు ఊపందుకున్నాయి. దీంతో గడిచిన రెండు రోజుల్లో పుత్తడి ధర రూ.1,000 ఎగబాకింది. ఢిల్లీ బులియన్ మార్కెట్లో తులం ధర మరో రూ.500 పెరిగి రూ.74,600 పలికింది. అంతకుముందు ఈ ధర రూ.74,100గా ఉన్నది. బంగారంతోపాటు వెండి కూడా పరుగులు పెట్టింది. పారిశ్రామికవర్గాలు, నాణేల తయారీదారుల నుంచి డిమాండ్ ఉండటంతో కిలో వెండి రూ.500 అధికమై రూ.85 వేలకు చేరుకున్నది. ఇటు హైదరాబాద్‌లో 22 క్యారెట్ తులం పుత్తడి ధర రూ.380 అధికమై రూ.67,150కి చేరుకోగా, 24 క్యారెట్ ధర రూ.410 ఎగబాకి రూ.73,250కి చేరుకున్నది. అలాగే కిలో వెండి రూ.500 ఎగబాకి రూ.91,500 పలికింది. గ్లోబల్ మార్కెట్లో ఔన్స్ ధర 2,550.90 డాలర్లు పలుకగా, వెండి 29.11 డాలర్లకు చేరుకున్నది.

మళ్లీ భారత్‌కు ఫోర్డ్?

న్యూఢిల్లీ/చెన్నై, సెప్టెంబర్ 11: భారతీయ మార్కెట్‌కు గుడ్‌బై చెప్పిన అగ్రరాజ్యం ఆటో దిగ్గజం ఫోర్డ్.. త్వరలోనే రీఎంట్రీ ఇచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. అమెరికా పర్యటనలో ఉన్న తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్.. ఆ సంస్థ ఉన్నతాధికారులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా తమ రాష్ట్రంతో మూడు దశాబ్దాలుగా ఉన్న అనుబంధాన్ని కొనసాగించాలని, చెన్నైలోని ప్లాంట్‌ను తిరిగి తెరవాలని స్టాలిన్ కోరారు. ఈ మేరకు తమిళనాడు సీఎం 'ఎక్స్'లో పోస్ట్ చేశారు. దీంతో ఫోర్డ్ పునరాగమనంపై తిరిగి అంచనాలు ఏర్పడుతున్నాయి. కాగా, 2021లో భారతీయ మార్కెట్ నుంచి ఫోర్డ్ వైదొలగిన విషయం తెలిసిందే. భారీ నష్టాలతోనే కంపెనీ ఈ నిర్ణయం తీసుకున్నది. అంతేగాక చెన్నైలోని తమ ప్లాంట్‌నూ జేఎస్‌డబ్ల్యూ గ్రూప్‌నకు అమ్మాలనుకున్నది. అయితే గత ఏడాది డిసెంబర్‌లో ఈ ప్రణాళికల నుంచి వెనక్కి తగ్గింది. ఈ క్రమంలోనే ఈ ఏడాది జనవరిలో కొత్త ప్రణాళికలకు శ్రీకారం కూడా చుట్టింది. అయితే మళ్లీ పెద్దగా కదలికలేవీ లేక పోవడంతో ఫోర్డ్ రాక సందిగ్ధంలో పడింది. కానీ స్టాలిన్ అభ్యర్థనకు ఫోర్డ్ నుంచి సానుకూల స్పందనే వచ్చినట్టు తెలుస్తున్నది. దీంతో ఫోర్డ్‌పై మళ్లీ ఊహాగానాలు ఊపందుకుంటున్నాయి. ఇదిలావుంటే చెన్నై ప్లాంట్‌లో హైబ్రిడ్, ఎలక్ట్రిక్ వెహికిల్స్ (ఈవీ)ను తయారు చేసేందుకు ఫోర్డ్ ఆసక్తితో ఉన్నట్టు సమాచారం. 1990లో ఫోర్డ్.. భారతీయ మార్కెట్‌లోకి ప్రవేశించింది. 2019లో మహీంద్రా అండ్ మహీంద్రాతో జట్టు కట్టినా కలిసిరాలేదు. కరోనా పరిస్థితుల నడుమ పూర్తిగా దేశీయ మార్కెట్‌కు దూరమైంది.



ఎంజీ మోటర్ సరికొత్త ఈవీ

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 11: ఎంజీ మోటర్.. దేశీయ మార్కెట్లోకి మరో ఈవీని పరిచయం చేసింది. మూడు రకాల్లో లభించనున్న ఈ కారు ప్రారంభ ధర రూ.9.99 లక్షలు. ఈ ధరలు ఢిల్లీ షోరూంనకు సంబంధించినవి. 38 కిలోవాట్ల బ్యాటరీ ప్యాక్ కలిగిన ఈ కారు సింగిల్ చార్జింగ్‌తో 331 కిలోమీటర్లు ప్రయాణించనున్నది. 15.6 ఇంచుల టచ్‌స్క్రీన్, 8.8 ఇంచుల డిజిటల్ డ్రైవర్ డిస్‌ప్లే, వైర్‌లెస్ ఫోన్ చార్జింగ్, ఆటోమేటిక్ ఏసీ, ఆరు ఎయిర్‌బ్యాగ్, ట్రైర్ ప్రెషర్ మానిటరింగ్ సిస్టమ్, ఎలక్ట్రానిక్ స్టేబిలిటీ కంట్రోల్ సిస్టమ్ వంటి ఫీచర్స్‌తో తీర్చిదిద్దింది. 3.3 కిలోవాట్ల ఏసీ చార్జర్ 13.8 గంటల్లో బ్యాటరీ చార్జింగ్ కానుండగా, 7.4 కిలోవాట్ల బ్యాటరీ 6.5 గంటల్లో, 50 కిలోవాట్ల డీసీ ఫాస్ట్ చార్జర్ కేవలం 55 నిమిషాల్లో పూర్తిగా రీచార్జికానున్నది. టాటా నెక్సాన్, మహీంద్రా ఎక్స్‌యూవీ 400, టాటా పంచ్‌లకు పోటీగా ఈ మాడల్‌ను ప్రవేశపెట్టింది.

DVV
BOX OFFICE
SHIVATHANDAVAME
3వ వారం
సరిపోదా
శనివారం
SVC
NETFLIX
సుదర్శన్ 35 ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
11.00,2.30,6.00,9.30
SVC శ్రీలక్ష్మి & ఇంద్రనాగేంద్ర - కర్నన్‌ఘాట్ 11.15,2.30,6.15,9.30PM
SVC నందిత ఎ/సి - ఆర్.సి.పురం
11.00,2.30,6.15,9.30
SVC శివశక్తి ఎ/సి - కాప్రా
11.15,2.30,6.15,9.30
శ్రీసాయిరామ - మల్కాజ్‌గిరి
11.15,2.30,6.15,10.00
SVC ఈశ్వర్ ఎ/సి - అత్తాపూర్
11.00,2.30,6.00,9.15
PRASADలో ప్రసాద్ - ఎన్.టి.ఆర్.గార్డెన్స్
10.45,11.15,2.25,4.35
7.05,7.35,10.25,10.45
PVR ఆర్.కె - బంజారాహిల్స్
12.00,3.35,7.10,10.45
PVR సంప్రదీమాల్ - పంజాగుట్ట
9.10,1.10,3.50,7.25,11.00
PVR ఇనీఆల్టిమాల్ - మాదాపూర్
10.00,1.05,4.15,7.25
10.30,11.00PM
PVR నెక్సస్ మాల్ - కూకట్‌పల్లి
11.15,12.15,3.50,6.25
,7.25,10.00,11.00PM
PVR గలేరియా - పంజాగుట్ట
9.10,12.45,4.00,4.45,
7.25,10.30,11.00PM
PVR పివిఆర్ - ఎర్రమంజిల్
9.25,1.05,3.40,7.15,
10.15,10.50PM
PVR పివిఆర్ - మూసారంబాగ్
11.40,1.05,4.15,7.25,
10.30,11.00PM
PVR ప్రెస్టన్ ప్రైమ్ - గచ్చిబౌలి
9.25,1.15,4.05,7.40,11.15
PVR ఐకాన్ - హైటెక్ సిటీ
9.40,1.15,4.05,7.20,10.55
PVR ATRIUM మాల్ - గచ్చిబౌలి
9.40,1.55,3.45,7.20,11.55
లులు మాల్ - కూకట్‌పల్లి
9.15,12.35,4.05,7.35,11.05
CCPL - మల్కాజ్‌గిరి
9.15,12.35,4.05,7.35,10.50
డి.ఎల్.ఎస్ - ఉప్పల్
9.15,10.00,12.35,4.05,7.35
మంత్రామాల్ - అత్తాపూర్
9.15,12.35,4.05,7.35,11.05
సుధ - శాలిబండ
9.30,12.50,4.20,7.50,11.20
ఐనాక్స్ బంజారాహిల్స్ 11.15
2.50,6.25,10.00,7.15,10.50
జి.ఎస్.ఎమ్ - మలీనాగూడ
10.45,11.55,3.30,6.00
,7.00,9.30,10.40PM
ఎం.పి.మాల్ - కాచిగూడ
10.45,2.20,6.00,9.30,10.20
సత్యవెన్నెస్ మాల్ - కవాడిగూడ
10.55,11.55,3.30,6.00
,7.00,9.40,10.40PM
అశోక ఎ/సి - వై.జంక్షన్
10.45,2.20,6.00,7.00,9.30
మీరజ్ సినిమాస్ - దిల్‌సుఖ్‌నగర్
9.30,12.40,4.00,7.30,11.00
మీరజ్ సినిమాస్ - ఐడిఏల్
10.00,12.40,4.30,7.15,11.00
మీరజ్ సినిమాస్ - చందానగర్
9.30,12.40,4.00,7.30,11.00
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
11.00,2.30,6.30,10.15
లక్ష్మినరసింహా - మియాపూర్
11.30,3.00,6.30,10.00
ఎఎంఆర్ - మౌలాలి
10.15,12.15,1.30,3.30,4.45
6.45,8.00,10.00,11.15
ప్లాటినమ్ - అమీర్‌పేట్
9.00,12.30,4.00,7.15,10.30
ప్రైమాల్ - సనత్‌నగర్
10.00,12.30,7.00PM
ప్రియదర్శిని - చంచల్‌గూడ
10.45,12.30,3.45,7.00,10.15
ప్రసాద్ - ఎల్బీనగర్
10.45,11.15,2.25,4.35
7.05,7.35,10.25,10.45
సంధ్య 70 ఎ/సి - ఎర్రగడ్డ
11.15,2.30,6.15,9.30
శ్రీకృష్ణ 70 ఎ/సి - ఉప్పల్
11.00,2.15,6.00,9.15
నర్తకి 70 ఎ/సి - అల్వాల్
11.30,2.30,6.30,9.30
ముక్తాసినిప్లెక్స్ - ఖైరతాబాద్
11.15,2.30,